క్లుప్తంగా

రేపు వార్డు వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న వార్డు వలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకున్నవారికి ఈ నెల 15వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పటమటలోని సర్కిల్–3 కార్యాలయంలోని జోనల్ కమిషనర్ చాంబర్లో ఈ నెల 15వ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు స్పెషల్ సెల్ (వార్డు సెక్రటేరియట్స్) లేదా 8185933187 నంబర్లో సంప్రదించాలని ఆయన సూచించారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



పాయకాపురం(విజయవాడరూరల్): నియోజకవర్గంలోని 61వ డివిజన్ శాంతినగర్‌కు చెందిన పోలూరి బలరాం రేణుక కుమారుడు దినేష్(22) పుట్టుకతోనే వైకల్యంతో పాటు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నందున ఆ పేద కుటుంబానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం బుధవారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి నెలా దివ్యాంగుల పెన్షన్ అందుస్తోందని రేణుక తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మెరుగైన వైద్యసేవలను ప్రభుత్వం అందజేస్తోందని వాటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తోట శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే పేద వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో 61వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బల్లం కిషోర్, ఎన్.సుబ్బారెడ్డి, బి.మధు, కైకాల శరన్, కోలా పవన్, అన్నపురెడ్డి రామిరెడ్డి, ఎం.కోటి, భరద్వాజ్, దాసం దుర్గారావు, ఓంకార్‌రెడ్డి, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

27న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజయవాడలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఈ నెల 27న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కొలసాని శ్రీనివాసరావు తెలిపారు. ఆ రోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిర్వహించే ఇంటర్వ్యూలకు ఆసక్తి అర్హతలున్న అభ్యర్థులు హాజరు కావచ్చని సూచించారు. పూర్తి వివరాలకు http://gdchvja.in/వెబ్‌సైట్‌లో చూడవచ్చునని ఆయన తెలిపారు.

చిన్నారులకు స్వెట్టర్ల పంపిణీ



మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు హెల్పింగ్ టు గెదర్ 2009 గ్రూప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన బుధవారం నిరుపేద చిన్నారులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు షఫీవుల్లా, మల్లిక మాట్లాడుతూ.. చలి పెరిగిన దృష్ట్యా నిరుపేద చిన్నారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో స్వెట్టర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్ట్ సభ్యులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు బి.వసంతకుమార్, హేమంతరావు పాల్గొన్నారు.

రాధానగర్‌లో చర్చి ప్రారంభం

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం, రాధానగర్‌లో నూతనంగా నిర్మించిన కొత్త నిబంధన చర్చిని ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి యరగొర్ల శ్రీరాములు, డివిజన్ కో ఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్, నగర కార్యదర్శి సీహెచ్ రవి, పాస్టర్ కె.సుధాకర్ బాబు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్‌లో కెమిస్ట్రీ డే వేడుకలు



మధురానగర్(విజయవాడ సెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్‌సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యాన కెమిస్ట్రీ డే వేడుకలు జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నారాయణ అతిథి ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన రసాయనశాస్త్రం ప్రాముఖ్యతను వివరించారు. కెమిస్ట్రీ డే పురస్కరించుకుని విద్యార్థులకు పోస్టర్ ప్రజంటేషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాసరావు, ప్రసాద్, ఎం.మాల్యాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రంలో సుభిక్ష పాలన

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే విష్ణు
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



32వ డివిజన్‌లో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుభిక్ష పాలన సాధ్యమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 32వ డివిజన్ అయోధ్యనగర్ 231వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి గుండె సుందర్‌పాల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను ఎగురవేసి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సచివాలయ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి జరగాలంటే జగనన్నతోనే జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. 231వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో 12 కోట్ల 15 లక్షల 87 వేల 8 రూపాయల లబ్ధి చేకూర్చిందని ఎమ్మెల్యే విష్ణు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు గవాస్కర్, వార్డు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా అడుగులు

పాయకాపురం(విజయవాడరూరల్): పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 61వ డివిజన్ 262 వ వార్డు సచివాలయ పరిధి వాంబేకాలనీలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో బుధవారం స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవితో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించిన పిమ్మట సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. చంద్రబాబు చేతగాని పాలనకు, జగనన్న సమర్థ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ఎమ్మెల్యే విష్ణు ప్రజలకు వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటి చెంతకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. జనవరి నెల నుంచి మూడు వేల రూపాయల చొప్పున వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్ వలంటీర్ల ద్వారా అందిస్తామన్నారు. అలాగే డీబీటీ ద్వారా సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు 14 కోట్ల 81 లక్షల 32 వేల 742 రూపాయల లబ్ధి చేకూర్చిందని ఆయన తెలిపారు. 398 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో పేదలకు ఇంతలా సహాయం అందించిన ప్రభుత్వం మరొకటి లేదని ఈ సందర్భంగా కితాబిచ్చారు. అందుకే జగనన్నని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని, అభివృద్ధి, సంక్షేమం నిర్విరామంగా కొనసాగేలా మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావ్, ఎండీ రఫీ, ఆర్ఎస్ నాయుడు, సత్యనారాయణ, మాలకొండయ్య, నాగిరెడ్డి, వెంకటేశ్వరావు, నాగమణి, దుర్గాప్రసాద్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



61వ డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణు

రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన 32వ డివిజన్‌లో నాలుగున్నరేళ్లలో రూ.7 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే విష్ణు అన్నారు. 32వ డివిజన్ బసవతారకనగర్‌లో రూ.21.59 లక్షలతో అభివృద్ధి పరచిన రోడ్లను కో ఆప్షన్ సభ్యురాలు గుండె సుభాషిణి, డివిజన్ ఇన్‌చార్జి గుండె సుందర్‌పాల్ తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. 2014లో టీడీపీకి వేసిన ఓటు నియోజకవర్గాన్ని పదేళ్ల వెనక్కి నెట్టిందని విష్ణు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సెంట్రల్ ప్రాంతాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. చిట్టచివరి గడపకు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు వెల్లడించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో డివిజన్లో ఎటు చూసినా సమస్యలే కనపడేవని.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రూ.40 లక్షలతో ఆర్చ్ రోడ్డును, రూ.15.35 లక్షలతో శానిటరీ కార్యాలయాన్ని ప్రారంభించామని గుర్తుచేశారు. కార్యక్రమంలో డీఈ(ఇంజినీరింగ్) గురునాథం, నాయకులు ఒగ్గు గవాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కోసమే ఇన్ఫర్మేషన్ పార్క్

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ప్లాంట్‌లో పనులను పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): నగరంలోని అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎక్సెల్‌ప్లాంట్ ప్రాంగణంలో వీఎంసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇన్ఫర్మేషన్ పార్కును బుధవారం వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ ఎలా జరుగుతుందీ, వ్యర్థ పదార్థాల నుంచి ఉపయోగపడే వస్తువులను ఎలా తయారు చేస్తున్నారనే దానిపై ప్రజలకు, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించేలా మ్యూజియం ఇన్ఫో పార్క్‌లో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ చూపించే సూక్ష్మ 3డీ మోడల్స్ పనులపై ఆరా తీశారు. ఎక్సెల్ ప్లాంట్‌లో ఫ్లవర్ వేస్ట్ మేనేజ్మెంట్, విండో కంపోస్టింగ్, వర్మీ కంపోస్ట్ ప్లాంట్, బయో మిథనేషన్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మ్యానేజ్మెంట్ ప్లాంట్లు, మినీ సూయిజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ప్లేసింగ్ యూనిట్, మాట్రెస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సి–డి వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్‌లు ఉన్నాయన్నారు. వీటి గురించి త్రీడీ పద్ధతిలో ప్రత్యక్షంగా విద్యార్థులకు, పిల్లలకు, ప్రజలందరికీ సమాచారాన్ని చూపించడమే ఇన్ఫర్మేషన్ పార్కు ముఖ్య ఉద్దేశమని కమిషనర్ వివరించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, ఏడీహెచ్ శ్రీనివాసు, డీసీపీ జుబిన్ సిరెస్ రాయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని



వైద్య శిబిరానికి వచ్చిన రోగుల రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): వికసిత్ భారత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె కేదారేశ్వరపేట మ్యాంగో మార్కెట్ సమీపంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ శిబిరంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం శిబిరానికి వచ్చిన రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో బాప్టిస్టుపాలెం యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేఘనందిత, ఇతర ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

మార్గశిర మాస పూజలు ప్రారంభం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గవర్నర్‌పేట లెనిన్‌సెంటర్‌లోని ఓం శ్రీ షిర్డీ నాగసాయిబాబా, నాగమానసాదేవి అమ్మవారి మందిరంలో బుధవారం మార్గశిర మాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అమ్మవారిని దర్శించుకుని నెల రోజుల పాటు జరిగే పూజల మహోత్సవాన్ని ప్రారంభించారు. మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే విష్ణు అమ్మవారికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగసాయిబాబాను దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారిని ఆవు పాలు, పంచామృతాలు, చెరుకు రసంతో అభిషేకించారు. ఈ సందర్భంగా సుధాస్వామి మాట్లాడుతూ బుధవారం నుంచి 2024 జనవరి 11వ తేదీ వరకు నాగమానసాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

అమర గాయకుల సేవలు ఆదర్శనీయం



గీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

విజయవాడకల్చరల్: అమర గాయకుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సీనియర్ గాయకుడు సయ్యద్ ఆలీ అన్నారు. ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కొత్తా పూర్ణానందం కళావేదికపై బుధవారం అమర గాయకుడు కిషోర్‌కుమార్, మహ్మద్ రఫీ, మన్నాడే, లతా మంగేష్కర్, ఘంటసాల తదితర గాయనీ గాయకుల స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. సయ్యద్ ఆలీ మాట్లాడుతూ హిందీ చిత్రగీతాలకు జాతీయ స్థాయి గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. కళా పోషకుడు మీరాకుమార్ మాట్లాడుతూ హిందీ గాయకులను తెలుగు వారు సమాదరించినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కొప్పరపు బలరామకృష్ణ మూర్తి, చిట్టిబాబు, పరచూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. డి.చంద్రశేఖర్, మల్లాది స్వాతి, రూపాశ్రీ, రాంబాబు తదితరులు తెలుగు, హిందీ చిత్రగీతాలను ఆలపించారు. సయ్యద్ ఆలీని, గాయకుడు రాంబాబును నిర్వాహకులు సత్కరించారు.

అయ్యప్ప స్వామికి విశేష పూజలు



దుర్గాపురంలో అయ్యప్పస్వామివారు

మధురానగర్(విజయవాడసెంట్రల్): దుర్గాపురం అయ్యప్పస్వామి మందిరంలో బుధవారం శ్రీమణికఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. గురుస్వామి బల్లెం పూర్ణయ్య స్వామి స్వామివారికి పంచామృతాభిషేకం పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం రెండు వందల మంది స్వాములకు అన్నప్రసాద వితరణ జరిగింది.

శ్రీదత్తసాయి మందిరంలో..

పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో బుధవారం కార్తిక మాసోత్సవాల్లో భాగంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ జరిగింది. మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీరమోహనరావు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు భోజనాలు వడ్డించారు. గత నెల రోజులుగా తాము చేస్తున్న అన్నప్రసాద వితరణకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. 300 మంది స్వాములు స్వామివారి ప్రసాదం స్వీకరించారు.

దేశానికే ఆదర్శంగా పాలన

- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు
- 30వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే విష్ణు తదితరులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని దేశానికే ఆదర్శంగా, పారదర్శక పాలన సాగిస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 30వ డివిజన్ 251వ వార్డు సచివాలయ పరిధిలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బీహెచ్ఎస్‌పీ జానారెడ్డి నగరపాలకసంస్థ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. దేవీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవటంతో పాటు ప్రభుత్వ పథకాలను వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో పెరిగిపోతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ముప్పేట దాడి చేస్తున్నాయన్నారు. ఇటువంటి సమయంలో మంచి చేస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. తమను గెలిపించిన ప్రజలకు చేసిన మంచిని గడప గడపకు వెళ్లి తాము చెప్పగలమని.. టీడీపీ హయాంలో పేదలకు ఏం చేశారో చెప్పే ధైర్యం గత పాలకులకు ఉందా..? అని సూటిగా ప్రశ్నించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

రూ.23 కోట్లతో అభివృద్ధి పనులు

గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతంలో తాము అధికారంలోకి వచ్చాక రూ.23 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే విష్ణు తెలిపారు. కేవలం రోడ్ల నిర్మాణానికే రూ.9 కోట్లు కేటాయించామన్నారు. జీవీఆర్ నగర్‌లో అమృత్ పథకంలో భాగంగా రూ.6.10 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ సంపు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే రూ.5 కోట్ల వ్యయంతో రాబోయే పదేళ్లకు సరిపడా 33 కె.వి. సబ్ స్టేషన్‌ను కూడా ఈ ప్రాంతంలో ప్రారంభించామని విష్ణు గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు మార్తి చంద్రమౌళి, పవన్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, నగర ప్రసాద్, డి.కృష్ణ, ముత్యాలు, సామంతకూరి దుర్గారావు, ఎస్.రామకృష్ణ, పవన్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): తన భార్య కనిపించడం లేదంటూ ఓ భర్త అజిత్‌సింగ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయోధ్యనగర్‌లో చీపురపల్లి రమణమ్మ(43), అప్పన్న దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కుమార్తెకు వివాహం కాగా కుమారుడు ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్యాభర్తలిద్దరూ వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్నారు. ఈ నెల 8న అప్పన్న పనికి వెళ్లి మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి చూడగా రమణమ్మ కనిపించలేదు. ఫోను చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుండడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు ఆమె కోసం పనిచేసే ప్రాంతంలో, స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు. రమణమ్మ భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): పోలి పాడ్యమిని పురస్కరించుకుని బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు దీపారాధనలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయాలకు చేరుకుని స్వామివారికి పూజలు చేసి దీపారాధనలు చేసి కాలువలు నీటిలో విడిచిపెట్టారు. తెల్లవారు జాము నుంచే భక్తులు పోటెత్తటంతో ముత్యాలంపాడులోని శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి దేవాలయం, అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీపీఠం కిటకిటలాడాయి. ఆలయ అర్చకులు పోలిపాడ్యమి విశిష్టతను వివరించారు. ఆలయాల్లో స్వామివారికి విశేషంగా అలంకారం చేసి పూజలు అభిషేకాలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే విష్ణు, కార్పొరేటర్లు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పేద ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలో 21 మందికి మంజూరైన రూ.13.85 లక్షల విలువైన చెక్కులను ఆంధ్రప్రభ కాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే విష్ణు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం లబ్ధిదారులకు ఈనెల 18 నుంచి కొత్త కార్డులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్డుల ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత క్యాంప్‌లను ప్రారంభిస్తామన్నారు. సీఎం, ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్లు ఇసరపు దేవీ, బీహెచ్ఎస్వీ జానారెడ్డి, శర్వాణీ మూర్తి, కుక్కల అనిత, నాయకులు అలంపూర్ విజయ్, యరగొర్ల శ్రీరాములు, ఉమ్మడి వెంకట్రావు, గుండె సుందర్ పాల్, ఇసరపు రాజు, కురిటి శివ పాల్గొన్నారు.


జంక్షన్‌లో గ్రామీణ తపాలా సేవకుల సమ్మె

హనుమాన్‌జంక్షన్‌రూరల్: గ్రామీణ తపాలా సేవకుల డిమాండ్ల పరిష్కారానికి చేపట్టిన దేశవ్యాప్త నిరవధిక సమ్మె రెండోరోజుకు చేరింది. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు బుధవారం తపాలా కార్మికులు విధులు బహిష్కరించి హనుమాన్‌జంక్షన్ పోస్టాఫీసు ఎదుట ఆందోళనకు దిగారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు.

పానీపూరి డబ్బులు కట్టలేదని స్నేహితుడిపై దాడి

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): తాము తిన్న పానీపూరికి డబ్బులు కట్టమని తమ స్నేహితుడిని బెదిరించడమే కాకుండా అతనిపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన ఘటన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దావు బుచ్చయ్య కాలనీకి చెందిన గొర్లె తేజ(19) ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం కళాశాలకు వెళ్లి వచ్చిన అతను సాయంత్రం తమ ఇంటి సమీపంలో ఉన్న పానీపూరి తినేందుకు పానీపూరి బండి వద్దకు వెళ్లాడు. అయితే అక్కడికి అదే సమయంలో తేజకు తెలిసిన రాహుల్, అతని స్నేహితుడు ఇద్దరు కూడా పానీపూరి తినడానికి వచ్చారు. మేము తిన్న పానీపూరికి కూడా డబ్బులు కట్టు అంటూ తేజను బెదిరించారు. దానికి తేజ తాను కట్టనని గట్టిగా చెప్పి ముందుకు వెళ్తుండగా రాహుల్, అతని స్నేహితుడు కలిసి తేజను దారిలో అడ్డగించి అతనిపై దాడికి పాల్పడ్డారు. తేజ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న తేజ తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.









విజయవాడ కృష్ణానది దుర్గాఘాట్‌లో దీపాలు వదులుతున్న మహిళలు, భక్తులు

పోలి కాంతులు

పోలిస్వర్గం దీప కాంతులతో కృష్ణానది దేదీప్యమానంగా వెలిగిపోయింది. కార్తిక మాసం ముగింపు సందర్భంగా విజయవాడ దుర్గాఘాట్‌లో బుధవారం తెల్లవారు జామున వేలాది మంది మహిళలు, భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న అరటి దొప్పలలో అలంకరించిన కార్తిక వత్తులు వెలిగించి, నది ఒడ్డున పూజలు చేసిన పిదప పోలి పోయి రావమ్మా అంటూ ఆ దొప్పలను నదిలో వదిలారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ